


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 13 జులై 2025 పేజీలు 8


## రైతన్నలకు అసలు బోనస్ వస్తుందా?

- యాసంగి ధాన్యానికి అందని బోనస్
- మూడు నెలలు నుంచి ఎదురుచూస్తున్న రైతన్నలు

**గద్వాల టౌన్ మేజర్‌న్యూస్:** ఆరుగాలం పండించిన వరి పంటకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న బోనస్‌జిల్లాలో ఇప్పటి వరకు అందలేదని, గతయాసంగిలో సన్నవడ్లు పండించిన రైతులు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఐకేపీ వరిధాన్యం కొను గోలు కేంద్రాల్లో సన్న వడ్లు అమ్మి సుమారు మూడు నెలలు పూర్తవు తున్నా డబ్బులు తమబ్యాంకు ఖాతాల్లో జమ కాకపోవడంతో అధికారుల చుట్టూ తిరుగుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్వింటాకు 500 బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా ఇప్పటి వరకు చెల్లించలేకపో తున్నదని నడిగడ్డ రైతులు అంటున్నారు.

**అన్నదాతల ఆవేదన :** ధాన్యాన్ని కొనుగోలు చేసేటప్పుడే క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ గా చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాగా, ధాన్యం విక్రయించి సుమారు మూడు నెలలు పూర్తవుతున్నా ఇప్పటి వరకు డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ కాకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అసలు బోనస్ వస్తుందా? లేదా? అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోనస్ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ కాకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారు. తమకు ఇంకా బోనస్ డబ్బులు అందలేదని రైతులు అధికారులను అడిగితే నిధుల కొరత అని తిప్పి పంపిస్తు న్నారని రైతులు అంటున్నారు. మూడు నెలలు గడుస్తున్నా రైతుల ఖాతాలో ఇంకా డబ్బులు జమ కాకపోవడంతో ప్రభుత్వంపై రైతన్నలు మండి పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిం చి ఇచ్చిన హామీమేరకు ధాన్యానికి సంబంధిం చిన బోనస్ డబ్బులను వెంటనే రైతుల ఖాతాలోజమచేయాలని రైతులు కోరుతున్నారు.



***ఇప్పటివరకు బోనస్ డబ్బులు అందలేదు..*** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన సన్న వడ్లకు క్వింటాకు 500 చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తామని ప్రభు త్వం హామీ ఇచ్చింది. నేను 55 క్వింటాళ్ల ధాన్యం పండించగా ఇప్పటి వరకు బోనస్ డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదు.

***– స్వామి రైతు. మన్నాపురం గ్రామం, ధరూర్ మండలం***



***కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తుంది..*** అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు 500 బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. 33 క్వింటాలుకు రావాల్సిన బోనస్ ఇప్పటిదాకా నాకు జమకాలేదు.

***– కుర్వ ఆంజనేయులు రైతు. పెంచికలపాడు గ్రామం, గట్టు మండలం***



***గత ప్రభుత్వమే మేలు..*** యాసంగిలో సాగుచేసిన వరి పంటను ఐకేపీ సెంటర్‌లో ధాన్యం అమ్మిన. క్వింటాల్‌కు 500 బోనస్ రాలేదు. గత ప్రభుత్వమే మేలు ఇచ్చిన హామీ నెరవేరుస్తుండే. ఈ ప్రభుత్వం హామీలే తప్పా అమలు కావడం లేదు.

***– ఔరంగరావు యువరైతు పాతపాలెం గ్రామం, కె.టి.దొడ్డి మండలం***



***బోనస్ పైనే ఆశలు..*** ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులకు ఆర్థికంగా ఇబ్బందికరంగా మారింది. నేను పండించిన వరిధాన్యం ఐకేపీ సెంటర్ లో విక్రయించగా వాటికి సంబందించిన బోనస్ అందలేదు.

***– రాము నాయుడు యువరైతు నీలహళ్లి గ్రామం, ధరూర్ మండలం***

## తాగునీటి సమస్యను తీర్చే కోసం నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని దౌదర్‌పల్లి సమీపంలో 2 కోట్ల వ్యయంతో 10 లక్షల లీటర్ల ట్యాంక్‌ను నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ భూమిపూజా చేసి పనులను ప్రారంభించడం జరిగినది. దౌదర్ పల్లి సమీపంలో విశ్వం వెంచర్స్( విల్లాస్) నందు వాటర్ ట్యాంక్‌కు ఎమ్మెల్యే భూమి పూజ చేసి దౌదర్ పల్లి, పరిధిలోని మెడికల్ కాలేజ్, డబల్ బెడ్ రూమ్ వాటర్ సప్లై కొరకు భూమిపూజ చేసి పనుల ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యేకి నాయకులు, అధికారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల జిల్లా కేంద్రంలో అమృత్ పథకంలో భాగంగా నూతన వాటర్ ట్యాంక్ లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. గద్వాల పట్టణంలోని ప్రజలకు నీటి సమస్య లేకుండా ఉండే విధంగా 30,40 సంవత్సరాలు దాకా ఎలాంటి నీటి సమస్య ఉండకుండా ప్రజలకు వేసవి కాలంలో కూడా నీళ్లను లభించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. భవిష్యత్తులో గద్వాల పట్టణంలో ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు లేకుండా ఉంది విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గద్వాల నియోజక వర్గం ప్రజల తరఫున సీఎంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ దౌలు శ్రీను ముదిరాజ్,

మిగతా 2లో

## నల్లమల ఘాట్ రోడ్లో ట్రాఫిక్ జామ్

**- శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** వీక్ ఎండ్ సెలవులు రావడంతో శనివారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారి లో వాహనాల రద్దీతో ట్రాఫిక్ జామ్ అయింది. దోమల పెంట నుంచి సున్నిపెంట వరకు వాహనాలు నిలిచిపోయాయి. శ్రీశైలం వెళ్లే యాత్రలు భారీగా తరలి వెళుతున్నారు. ఈ క్రమంలో వాహనాల రద్దీతో అలాగే శ్రీశైలం ప్రాజెక్ట్ మూడు గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ గల గలగల పారే కృష్ణా జలాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వందలాది వాహనాల్లో యాత్రికులు తరలిరావడంతో వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఘాట్ రోడ్లో వెళ్తున్న వాహనాలు ఏమాత్రం జాగ్రత్తలు పాటించకుంటే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని కొత్తపల్లి గ్రామానికి ఒక కోటి తొంబై లక్షల రూపాయలతో నూతనంగా బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రెండు సార్లు ఈ రోడ్డు పేరు చెప్పి ఓట్లు వేయించుకుని, రోడ్డు వెయ్యకుండా మోసం చేశారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కొత్తపల్లి గ్రామానికి 1కోటి 90లక్షల రూపాయలతో రోడ్డు వేయిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలను అందజేస్తూ, గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. దానికి గ్రామ ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న టాస్క్ శిక్షణా కేంద్రాన్ని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా టాస్క్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులను అడిగి శిక్షణ గురించి వివరాలు తెలుసుకున్నారు. టాస్క్ శిక్షణా కేంద్రంలో ఇచ్చే శిక్షణ చాలా ఉపయోగపడుతుంది అని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు చెప్పారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, సంజీవరెడ్డి, టాస్క్ సిబ్బంది సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
13 జూలై 2025

## తాగునీటి సమస్యను తీర్చే కోసం నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

(మొదటిపేజీ తరువాయి)

పూడూరు కృష్ణ, శ్రీమన్నారాయణ, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్ సుధాకర్, సుదర్శన్, నాగులు యాదవ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, సోమన్న పార్టీ నాయకులు ధర్మ నాయుడు, మధు, అన్వర్, ప్రవీణ్, ఓం ప్రకాష్, నరేందర్ రెడ్డి, పవన్ యాదవ్, వీరేష్, శ్రీనివాస్ యాదవ్, హనుమంతయ్య శెట్టి, గువ్వల గోపాల్, మోహన్ యాదవ్, విశ్వం విల్లాస్ అధినేత శ్రీధర్, శ్రీహరి, అధికారులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## టిపిసిసి మీడియా కమ్యూనికేషన్స్ చైర్మను కలిసిన ఆర్టీఐ చైర్మన్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** టిపిసిసి మీడియా కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డిని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ కొంకి రమేష్ కలిశారు కొత్తకోట జాతీయ రహదారి మీదుగా వెళుతున్న ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల కోర్టు ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జిస్ నేరెళ్ల వెంకట హైమ పూజిత సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు న్యాయమూర్తికి ఆలయ అర్చకులు వాల్మీకి పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రం అందజేశారు.

## ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లాలో నమోదైన ప్రతి ఒక్క కేసులో నిందితులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకుండా దర్యాప్తు పురోగతిపై పూర్తి క్షుణ్ణంగా పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతోజిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్ పెండింగ్ కేసులపై దృశ్య సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమితలిమిట్లో ఉండాలని. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సీఐ లకు సూచించారు. పోక్సో, అత్యాచార కేసులలో జిల్లా భరోసా సేవలను వినియోగించుకొని, బాధితులకు మెడికో, లీగల్ సేవలను అందిస్తూ, వీలైనంత త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, దోషులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం మరియు ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, ఐటి కోర్, డిసిఆర్బి, కమ్యూనికేషన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వలస కూలి మృతి



**కోడేరు, మేజర్ న్యూస్.** మండల పరిధిలోని తీగలపల్లి సమీపంలో గల మెగా కంపెనీకి గత మూడు రోజుల క్రితం ఉత్తరప్రదేశ్ కు చెందిన చంద్రశేఖర్ సింగ్ (31) అనే వ్యక్తి కూలి పనుల నిమిత్తం మెగా కంపెనీలో చేరాడు. అయితే శనివారం మెగా కంపెనీ సమీపంలో గల టేకు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని కోడేరు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం నాగర్కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వారు అన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించాలి

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఓటు బ్యాంకును కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర**
**- కాంగ్రెస్ పార్టీవి కామారెడ్డి డిక్లరేషన్‌ను కప్పిపెట్టే డ్రామాలు**
**- ఆర్డినెన్స్ ఆపి 42శాతం బి.సి.రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడుగట్టు యాదవ్**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ లో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించాలని వనపర్తి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ను కప్పిపెట్టే డ్రామాలు ఆడుతోందని బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఘాటుగా విమర్శించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశములో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బి. సిల ఓట్లు కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ ఆర్డినెన్స్ అంటూ మరోసారి మోసం చేస్తుందని ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు ఉంటే అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి ఎందుకు పంపిందని ఎద్దేవా చేశారు. 50శాతం బి.సి జనాభా దాటితే తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ చేయాలని మీ లెక్కల ప్రకారం 42శాతం రిజర్వేషన్లు ఉన్నపుడు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని గట్టు యాదవ్ ప్రశ్నించారు. రాజ్యాంగ సవరణ, పార్లమెంట్ ఆమోదం తర్వాతనే బి.సి.రిజర్వేషన్లు అమలు అవుతాయని తెలిసి కాంగ్రెస్ పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీని బద్నాం చేయడానికి కొత్తనాటకానికి తెరలేపిందని ఆరోపించారు. కార్మిక,రైతు చట్టాలకు చట్టబద్ధత కలిపించినట్లుగానే బి.సి రిజర్వేషన్లు 42శాతానికి చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని గట్టు యాదవ్ డిమాండ్ చేశారు పలుస.రమేష్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం పైగా బి. సిలు పోటీచేస్తున్నారని వారు విధులు,నిధులు లేక ఉత్సవిగ్రహాలుగా మిగిల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 90శాతము స్థానిక సంస్థలలో బి.సి,ఎస్.సి,ఎస్.టి, మైనార్టీ, దళితులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని వారికి సరైన విధులు, నిధులు, కార్యాలయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నందిమల్ల. అశోక్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ నుండి తప్పించుకొని బి.సిల ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కుయుక్తులు, కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. రాజ్యాంగ సవరణ, పార్లమెంట్ ఆమోదంతో 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాల పట్ల బి.సి. నాయకులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గొర్లకాపరుల జిల్లా మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు వనం.రాములు,వేణు యాదవ్, బొల్లెద్దుల. బాలరాజు, పృథ్వీనాథ్, కర్రేస్వామి, వడ్డే. ఈశ్వర్, కడుకుంట్ల. శ్రీను, జోహేబ్ హుస్సేన్, చిట్యాల. రాము, టి. సురేష్, గుంటి. కృష్ణ, వంశీ, మెంటేపల్లి. రామకృష్ణ, భగవంత్ యాదవ్, సవాయిగూడెం. రామకృష్ణ, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రంను అడ్డుకున్నది కాంగ్రెస్ నాయకులే

**- భూత్పూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు**



**మక్తల్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని భూత్పూర్ ను పునరవాస గ్రామంగా నోచుకోకుండా అడ్డుకున్నది భూత్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి కురుమయ్య గౌడ్, వారి అనుచరులేనని భూత్పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కురువ చిన్న నరసింహులు, బీరప్ప, బుడ్డ బీరప్ప, లక్ష్మయ్య, బోయ అన్నయ్య, కోరి అంజప్ప, హనుమంతులు స్పష్టం చేశారు, శనివారము ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ కురుమయ్య గౌడ్ తన అనుచరుల తమ ప్రయోజనం కోసం అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో చేరే వారిని టిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు వారికి లేదన్నారు 2010లో గ్రామానికి పునారావసం గ్రామంగా గుర్తించి జీవో తీసుకొచ్చింది మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. 2009 నుంచి 2014 వరకు ఎమ్మెల్యేగా ఉన్న దయాకర్ రెడ్డితో మీరు ఎందుకు పునాస గ్రామంగా జీవోను అమలు చేయలేకపోయారు అని ప్రశ్నించారు కేంద్రం పేరు చెప్పి ప్రతి షెడ్ కు పదివేల చొప్పున దాదాపు 40 లక్షలు వసూలు చేసిన కురుమయ్య గౌడ్ ది కాదా అని వారు ప్రశ్నించారు నేటి వరకు గ్రామ ప్రజలకు ఆ లెక్కలను చూపించలేక ముఖాన్ని చాటేసుకునేది వాస్తవం కాదా అని మరో మారువారు. ప్రశ్నించారు. త్రీసభ్యకమిటీ సభ్యులు గ్రామానికి వచ్చి బీబీఆర్ ఎస్ బి బి ఆర్ నెంబర్ అని వేస్తుంటే ఏఈ పై దాడి కి ప్రయత్నించినా నేటి కాంగ్రెస్ నాయకుల అనే విషయాన్ని మర్చిపోవద్దని వారు సూచించారు 2018లో మరోసారి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం చిట్టెం రామ్మోహన్ రెడ్డి పునరవాస గ్రామంగా గుర్తించి నిర్వాసితులకు అన్ని రకాలుగా సాయం చేయాలని కోర్టులో కేసు వేయించిన మాట వాస్తవం కాదని వారు ప్రశ్నించారు 2021లో కోర్టులో గెలిచిన తర్వాత అడ్వకేట్ ద్వారా నోటిఫికేషన్ వేయించుకోవాలని గ్రామ సర్పంచ్ తో పాటు తనను పిలిచిన చెప్పిన విషయము మర్చిపోవడం ఎంతవరకు సమంజసం అని.చెప్పిన పట్టించుకోకుండా కాలయాపన చేసింది భూత్పూర్ కాంగ్రెస్ నాయకులేనని వారు అన్నారు 2025లో జనవరిలో సర్పంచి ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతోటి మంత్రి జూపల్లిని పిలిపించి వారంలోగా నోటిఫికేషన్ వేస్తామని ప్రకటించిన విషయం ఏమైందని వారు అడిగారు మళ్లీ సెప్టెంబర్ నెలలో స్థానిక సంస్థ ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతోనే కొత్త డ్రామాకు దిగారని అన్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం నాడు గ్రామ పంచాయతీ దగ్గర సమావేశం ఏర్పాటు చేసి ప్రజల ఓట్లను ఎలా దండుకోవాలని వారిని ఎలా మోసం చేయాలని దురుబుద్ధి దురుద్దేశంతోటే ఈ యొక్క సమావేశం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం జరిగిందని వారు స్పష్టం చేశారు.

## ఆషాడ మాస గోరింటాకు సంబరాలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ భగత్ సింగ్ కాలనీలో శనివారం ఆషాడ మాస గోరింటాకు సంబరాలను మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఘనంగా జరుపుకున్నారు. ఆషాడ మాసం లో మహిళలు ఎంతగానో ఇష్టపడే గోరింటాకు ను ఒకరి చేతికి ఒకరు వివిధ డిజైన్లలో వేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు వేసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, మహిళలు అందరూ ఒకే వేదికలో గోరింటాకు వేసుకోవడం ఐక్యతకు నిదర్శనమన్నారు, ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ కాలనీ మహిళలు తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో విశ్వకర్మలకు 400 సీట్లు ఇవ్వాలి

### - విశ్వకర్మ మ్యారేజ్ సెంటర్ చైర్మన్ విశ్వనాధుల పుష్పగిరి ఆచార్యులు



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** తెలంగాణలో స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే కులాల వారిగా విశ్వకర్మలకు జనాభా దామాషా ప్రకారం ఐదు శాతం (400)సీట్లు కేటాయించాలని విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ చైర్మన్ విశ్వనాధుల పుష్పగిరి ఆచార్యులు పేర్కొన్నారు. శనివారం విశ్వకర్మ చైతన్య పాదయాత్ర అడ్డాకుల మండల కేంద్రానికి చేరుకొనగా విశ్వబ్రాహ్మణులు ఘన స్వాగతం పలికిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేస్తున్న విశ్వనాధుల పుష్పగిరి ఆచారి, గుగ్గిల సతీష్ ఆచారి, బాల నరసింహాచారి, రంజిత్ ఆచార్యులకు మండల విశ్వబ్రాహ్మణులు స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుష్పగిరి ఆచారి మాట్లాడుతూ ఈనెల 6న 11 మందితో హైదరాబాద్ ఎల్బీనగర్ నుండి మొదలైన పాదయాత్ర జూలై 27న బ్రహ్మంగారి మఠం చేరుకుంటుందని అన్నారు. ఒక కార్యాచరణతో భవిష్యత్తు పోరాటాల కోసం యువతలో స్ఫూర్తి ఐక్యమత్యం చేసేందుకు యాత్ర ఒక ప్రేరణగా నిలుస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో పెంటాచారి, భాస్కర చారి, నవీన్ ఆచారి, జగదీశ్ చారి, శ్రీధర్ చారి, సతీష్ చారి, శివాచారి, రామాచారి, కురుమూర్తి చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరణ

**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరణ మహోత్సవాన్ని ఆ సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్, డివిజన్ ఆఫీస్, జడ్చర్ల డివిజన్ ఆఫీస్ కార్యాలయాల వద్ద తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కార్యనిర్వాక అధ్యక్షులు డీ.శ్యామ్ మనోహర్ మేడి రమేష్, డి చంద్రయ్య ఆధ్వర్యంలో ఆ సంఘం జెండాలను




ఆవిష్కరించారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో 1992లో ఆవిర్భవించిన సంఘం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల హక్కుల సాధన, సమస్యలు పరిష్కారం, ప్రైవేటీకరణ విధానాల పై రాజులేని పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతుందని ఆ సంఘం నేతలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అదనపు కార్యదర్శి సోమ్లా నాయక్, టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు ఆనంద్ బాబు, ప్రధాన కార్యదర్శి బీచుపల్లి కార్యనిర్వాక అధ్యక్షులు జై నరసింహ ఉపాధ్యక్షులు ఎస్ మహేష్, మహబూబ్నగర్ రీజినల్ కార్యదర్శి టీ.గంగాధర్, వివిధ జిల్లాల రీజియన్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పి ఎన్.బి.రత్నం

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు ఎస్పి ఎన్.బి.రత్నం ఆయన పోలీస్ స్టేషన్ కు సంబంధించిన వివిధ క్రైమ్ రికార్డులను, కేసు డైరీని, ముఖ్యమైన కేసుల దర్యాప్తు




వివరాలు,సిబ్బంది విధులు,పనితీరుకు సంబంధించిన రికార్డులను,పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, తమ సమస్యలపై పోలీస్ స్టేషన్ కు వచ్చిన వారికి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని.రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని డ్రంకన్ డ్రైవ్,సైబర్ క్రైమ్,కుల వివక్షత నిర్మూలనపై, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై,రోడ్డు భద్రతా నియమాలపై జనసంచారం ఉన్న ప్రాంతాలలో, కళాశాలలు, పాఠశాలల్లో, గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని.ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరించాలని ఆయన ఎస్ఐ విక్రమ్,పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు.

# పసల్ బీమా యోజన వెంటనే అమలు చేయాలి

### - భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు అంజన్ రెడ్డి



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** పసల్ బీమా యోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు అంజన్ రెడ్డి కోరారు శనివారం మండల కేంద్రంలో గల శివాలయం మండపం దగ్గర మండల అధ్యక్షునీ మండల మధుబాబు అధ్యక్షతన జరిగిన మండల నెల వారి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎద్దుల అంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో గల ఫసల్ బీమా యోజన అమలు చేస్తామని ఇప్పటివరకు చేయలేదు అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఫసల్ బీమా యోజన గత ప్రభుత్వం అమలు చేయకపోవడంతో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ప్రకటించడం జరిగింది. కానీ అధికారంలోకి వచ్చి 19 నెలలు నడుస్తున్న ఇప్పటివరకు ఫసల్ బీమా యోజన నీ అమలు పరచలేదు కాబట్టి ఇప్పటికైనా స్పందించి వెంటనే ఫసల్ బీమా యోజన అమలు చేయాలి. ఎందుకంటే గత సంవత్సరము అతివృష్టి వల్ల పత్తి పంట వల్ల రైతులు ఎంతో నష్టపోయారు. ఈ ఖరీఫ్ సీజన్లోనైనా కట్టుకుందామంటే ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు. కావున వెంటనే అసలు బీమా యోజన అమలుపరిచి రైతులని ఆదుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్ చేస్తుంది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గండ్ల చంద్రయ్య, జిల్లా సహకార్యదర్శి గుద్దేటి ఆంజనేయులు, జిల్లా కోశాధికారి ఎన్ వెంకట్రామిరెడ్డి, మండల సహకార్యదర్శి మొగ్గ కృష్ణయ్య,జనంపల్లి ప్రతాప్ రెడ్డి, వివిధ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు మరియు రైతులు పాల్గొన్నారు.

# చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్‌లు అమలు చేశాకే ఎన్నికలు నిర్వహించాలి

### - బిసిజాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్

**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారంనారాయణ పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన నియోజక వర్గం ముఖ్యనాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడుతూ బీసీ దళపతి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ య్య పోరాట ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్ని కలలో బీసీ డిక్లరే షన్‌లో బీసీ రిజర్వేషన్ లు పెంచుతామని ప్రకటించింది తప్పా బీసీలపై ప్రేమ తో కాదని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కంటి తుడుపు చర్యలా కాకుండా చట్టబద్ధతతో కూడిన 42శాతం రిజర్వే షన్ లు అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టబద్ధతలేని ఆర్డినెన్సల ద్వారా బీసీలకు ఒరిగే దేమీ లేదని, గతంలో కేరళ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థాని క సంస్థల ఎన్నికలలో రిజర్వే షన్లను పెంచాలని చేసిన ప్రయత్నాన్ని 50శాతం రిజ ర్వేషన్ల సీలింగ్ విధానానికి వ్యతిరేకమవుతుందని కోర్టులు అడ్డుకున్న సంగతి తెలిసిందే అన్నారు. రిజర్వేషన్లు పెంపును వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళితే ఎన్ని కలు ఆగిపోతాయన్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియనిది కాదని అన్నారు. రిజర్వేషన్లు అమలు కాక ముందే బీసీ సంక్షేమ శాఖ మంత్రి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం వెనుక మతలబ్ ఏమిటని ప్రశ్నించారు. అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన తర్వాతే



పాఠశాలలుప్రారంభమయ్యాయని విద్యాసంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయలేదని, ప్రభుత్వ అనుసంధా నమైన నామినేటెడ్ పోస్టులలో బీసీలకు అవకాశం కల్పించకుండా ఎందుకు అణచివేస్తున్నారని మండిపడ్డారు. మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసు కున్నంత మాత్రాన రిజర్వేషన్లు అమలు అయినట్లు కాదని, దానికి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. సంబరాలు మానుకొని చట్ట బద్ధతో కూడిన రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం పైఒత్తిడితేవాలని అధికార పార్టీలో పనిచేస్తున్న ప్రజాప్రతిని ధులను మాజీ ప్రజా ప్రతినిధులను, కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమం లోబీసీ జాగృతి సేననాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం

### - బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం - మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ

**లింగాల మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కల కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నెరవేరిందని అధ్యక్షులు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, పార్టీకి చెందిన బీసీ నాయకులు కురువ శ్రీశైలం అన్నారు. బీసీలకు స్థానిక ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మంత్రివర్గం ఆర్డినెన్స్ చేసిన నేపథ్యంలో శని వారం లింగాలలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు కురువ శ్రీశైలం ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకు



న్నారు. కాంగ్రెస్ అగ్రనేతల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టపాసులు కాల్చిన కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ స్వీట్లు పంచుకొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని బీసీ గణణ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. కులగణణ సర్వే నివేదిక ఆధారంగా బీసీలకు విద్యా, ఉద్యోగాలు, స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించారని గుర్తుచేశారు. బిసి రిజర్వేషన్ను అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. సామాజిక న్యాయం పాటిస్తుందన దానికి నిదర్శనమని ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసింద న్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవ డానికి కృషిచేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు రాజల్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ముక్తార్,యాదయ్య, సురాపూర్ తిరుపతయ్య, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, వెంకటయ్య గౌడ్ ,నిరంజన్ చారి,శంకర్ రాథోడ్,పూజారి వెంకటయ్య, వెంకటయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు సలేశ్వరం, రవి, శివ గౌడ్, రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి 51 వేల విరాళం అందజేసిన పసుల సుగుణమ్మ



**పదర. మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి పశుల వెంకటయ్య జ్ఞాపకార్థం వెంకటయ్య భార్య సుగుణమ్మ కుమారులు శంకర్. భాస్కర్ శనివారం నాడు ఆలయ కమిటీ నిర్వాహకులకు 51 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం హైదరాబాదులో ప్రవేట్ ఉద్యోగం చేస్తున్నానని భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతుగా సహకరిస్తానని ఆయన తెలిపారు. ఆలయ నిర్మాణానికి 51 వేల రూపాయలు విరాళం అందజేయడంపై ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తిప్పర్తి శ్రీనివాసులు. పోలా సత్యనారాయణ. వ డుగుల శ్రీనివాసులు. రాములు గౌడ్ దాతలు సుగుణమ్మ. శంకర్. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి భూమి పూజ



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని అవుసలోనిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా క్రీడాకారుల కోరిక మేరకు క్రీడా మైదానం కొరకు స్థలపరిశీలన చేసి, 2 లేదా 3 ఎకరాలలో మైదానాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

## శ్రీ తిమ్మప్ప స్వామికి భక్తుల పూజలు



**మల్దకల్ మేజర్‌న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి,అరవిందరావు ఆధ్వర్యంలో తాటికుంట గ్రామానికి చెందిన మల్దకల్ గౌడ్ దంపతులు అన్న దానం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, వాల్మీకి పూజారులు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిపోతున్న పాడి పశు సంపద.!



**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** మండలంలోని గ్రామాలలో పశు సంపద తగ్గిపోతూ వస్తుంది. గతంలో ప్రతి ఇంటికి ఆవు, గేదె లేక మేకలు తదితర జంతువులను రైతులు పెంచుకునేవారు. వాటి ద్వారా జీవన ఉపాధిని పొందేవారు. ప్రస్తుతం వ్యవసాయ సాగు విస్తీర్ణం పెరగడంతో వాటిని మేపేందుకు వీలు లేకపోవడం వలన రైతులు పశువులను సంతలో అమ్మేస్తున్నారు. ఉన్న కొద్దిపాటి పశు వులను కాపాడుకునేందుకు ప్రభుత్వం పాడి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్వచ్ఛమైన పాలు ఎక్కడ దొరుకుతాయని వెతికే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పాడి రైతులు తెలిపారు. పాడి రైతులు పశువులను మేపేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పాడి రైతుకు దాన ఇతర ఖర్చులు ఎక్కువగా వస్తున్నాయన్నారు.

# శ్రీ పడమటి ఆంజనేయ స్వామి భూములను కాపాడాలి

### - మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందించిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నాయకులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ భూములను కాపాడాలని మంత్రి వాకిటి శ్రీహరికి విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు వినతిపత్రం అందించడం జరిగింది. పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా దేవాలయ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పి. ప్రాణేశాచారి ప్రమాణ స్వీకరణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిపాల్గొని స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి, దేవాలయం చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టి ప్రమాణ స్వీకారం చేసిన పి.ప్రాణేశాచారిని ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో పట్టణంలోని జాతీయ రహదారికి ప్రక్కనగల సర్వే నంబర్లు 34,35,44 భూముల సర్వేలను అఖిలపక్షం, ధార్మిక సంస్థలు, భక్తులందరి సమక్షంలో పకడ్బందీగా సర్వేనిర్వహించి హద్దులు నిర్ధారించి శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయ భూమి, వాటర్‌ట్యాంక్‌లో గల ప్రభుత్వ మున్సిపల్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని తెలంగాణ రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్, కార్యనిర్వాహణ అధికారికి విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవ సభ్యులు వి. భీమ్ రెడ్డి, జిల్లా సహకార్యదర్శి డి.భాస్కర్ రెడ్డి ప్రఖండ అధ్యక్షులు కే.సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న, పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు, పట్టణ ఉపాధ్యక్షులు మోనప్ప చారి, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# కిచెన్ గార్డెన్ కూరగాయల సాగుపై... రైతులకు ఉద్యానవ విద్యార్థుల అవగాహన

### - పదిమంది రైతులకు ఉచితంగా విత్తనాల పంపిణీ - జాతీయ సేవా పథకంలో భాగంగా మోజెర్ల ఉద్యనవన విద్యార్థుల అవగాహన



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** కిచెన్ కూరగాయల సాగుపై మోజెర్ల ఉద్యానవన కళాశాల విద్యార్థులు గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. పెద్దమందడి మండల పరిధిలోని మోజర్ల గ్రామంలో ఉద్యాన కళాశాల, మోజర్ల వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం (యూనిట్–2) లో రెండవ రోజులో భాగంగా ఉద్యాన కళాశాల విద్యార్థులు వీధులను ఊడ్చి శుభ్రం చేశారు. అలాగే రోడ్లపై పెరిగిన వయ్యారిభామ మొక్కలను కూడా తొలగించారు మరియు గ్రామస్థులకు పచ్చదనం పీపరిశుభ్రత, స్వచ్ఛ భారత్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ మన్యం మరియు జైపాల్ రెడ్డి వాళ్ళ పెరట్లో కిచెన్ గార్డెన్ కూరగాయల విత్తనాల ప్రదర్శన చేసిఅవగాహన కల్పించడం జరిగింది. దానితోపాటుగా గ్రామంలోని పది మంది రైతులకు కిచెన్ గార్డెన్ విత్తనాలకిట్‌లు ఉచితంగా ఇచ్చారు. యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. భాస్కర్ వయ్యారి భామ మొక్కలను సామూహికంగా పూత దశకు రాకముందే తొలగించినట్లయితే వాటి నుండి వచ్చే సమస్యలను అరికట్టవచ్చు మరియు ప్రతి ఇంట్లో మన కుటుంబానికి సరిపోయే నాణ్యమైన కూరగాయలు సాగు చేసుకోని ఖర్చును తగ్గించి ఆరోగ్యాన్ని పెంచుకోవాలని అని గ్రామస్థులకు వివరించారు. ఈ రోజు కార్యక్రమంలో 26 మంది ఉద్యాన విద్యార్థులు, మాజీ సర్పంచ్ మన్యం, జైపాల్ రెడ్డి, గట్టు కృష్ణయ్య, గట్టు రాజు, జె. మన్యం, ఎ.రాములు, పెద్ద సత్యా రెడ్డి, గొల్ల రాములు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే క్రీడల్లో రాణించాలి : సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుండే క్రీడల్లో రాణించాలని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి, నాగార్జున తెలిపారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో అండర్ 14, 16, 18, 20, మెన్ అండ్ ఉమెన్ విభాగాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్‌లో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు, ఈ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ ప్రారంభోత్సవానికి అతిథులుగా సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగార్జున, ఎస్సైలు మాధవరెడ్డి, ఎస్సై రాజశేఖర్ లు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడా ఎంపికల జెండా ను ఊపి ప్రారంభించారు, ఆగస్టు 03 04 తేదీల్లో హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో జరగబోయే సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం సీఐ నాగార్జున మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు, క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వంతో పాటు దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను తట్టుకునే శక్తి సామర్థ్యాలు సిద్ధిస్తాయన్నారు, విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రీడల్లో రాణించాలని రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో అంచెలంచెలుగా ఎదిగి విశ్వ విజేతలుగా నిలవాలని సీఐ ఆకాంక్షించారు, క్రీడలతో స్నేహ సంబంధాలు పెరుగుతాయని శారీరక మానసిక ఉల్లాసం కలిగి క్రీడాకారులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని సిఐ పేర్కొన్నారు, క్రీడాకారులు గెలుపోవటములు సమానంగా స్వీకరించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, సంయుక్త కార్యదర్శులు పరశురామ్, అంజయ్య లతో పాటు సీనియర్ క్రీడాకారుడు స్కైలాబ్, ప్రకాష్, రాజేంద్రప్రసాద్ అంజి జగన్,పీ డీలుఎస్, ప్రసాద్, ప్రకాష్, మైబమ్మ, శారద, జగన్, బాల శ్రీ, సుభాషిని, బాలయ్య, పీఈటీలు రాజేందర్, మల్లేష్, రాధిక, విజయలక్ష్మి, గోమతి, అనిత, వెన్నెల, పద్మ, మల్లేష్ తదితరులు ఉన్నారు.

# కథక్ నృత్య కళాకారిణి మంగళాభట్‌కు ఘననివాళులు



**పాలమూరు మేజర్ న్యూస్:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జాతీయ ప్రముఖ కథక్ నృత్య కళాకారిణి మంగళాభట్ చిత్రపటానికి నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో మంగళాభట్ సంస్మరణసభ నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించిన అనంతరం మంగళభట్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలరాజు మాట్లాడుతూ మంగళ బట్ దేశ విదేశాల్లో కథక్ నృత్య ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకుల మన్ననలు పొందిందని కొనియాడారు.గతేడాది భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేత కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డును అందుకున్న గొప్ప కళాకారిణి అని అభివర్ణించారు. హైదరాబాద్‌లో ఆకృతి కథక్ నృత్య కేంద్రాన్ని స్థాపించి మూడు దశబ్దాలకు పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఎంతోమంది కళాకారులుగా తీర్చిదిద్దిన గొప్ప మాతృమూర్తి అని, ఆమెసేవలు ఆదర్శనీయమైనవని తెలిపారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా కోశాధికారి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు ఎం రాములు, కర్వేన నర్సిములు, సాంస్కృతిక కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా నాయకులు రమేష్, శ్రీకాంత్, సనాతన బాలస్వామి, రాఘవేందర్, ఆంజనేయులు, బస్వరాజ్, సంగీత నృత్య కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు నాగార్జున, పాండు, రామచంద్రయ్య, ఈశ్వర్, గంగన్న పాల్గొన్నారు.

## పిఆర్టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా పి. బాలరాజు



**మక్తల్ మేజర్‌న్యూస్:** మండల పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్ష పదవికి శుక్రవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా గోపాల్ రెడ్డి, ఎన్నిక కాగా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా పి.బాల రాజు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా పి. బాలరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను సాధించడంలో కృషి చేస్తానని తెలిపారు.ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా బాధ్యులకు, ప్రాథమిక సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేట్ అధ్యక్షులు ఆర్కే అశోక్, మండల ప్రధాన కార్యదర్శి బాబు, జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపతి, అలాగే వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, బలరాం, తిమ్మన్న, శేఖర్, వెంకటేష్, అజయ్, మారుతి, వరుణ్, రామ్ కిరణ్, శివశంకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**వెల్దండ. మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామపం చాయతీ పరిధిలోని బుగ్గకాలువ తండాకు బీటీరోడ్డును మంజూరు చేయాలని. చెదురుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్. శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చెదురుపల్లి నుండి బుగ్గ కాలువ తండా కు మూడు కిలోమీటర్ల మట్టి రోడ్డు ఉందని ఈ రహదారి నుండి ఎర్ర పల్లి. గోకారం. మీదుగా చారకొండ ప్రాంతాలకు నిత్యం వందలాది మంది ప్రయాణిస్తూ ఉంటారు. అదేవిధంగా ప్రతి నెల రేషన్ బియ్యం కోసం బుగ్గకాలువ తండా నుంచి చెదురుపల్లి. గ్రామానికి రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని. ప్రమాదాలకు గురవుతున్నారని. వెంటనే మట్టి రోడ్డు తొలగించి బీటి రోడ్డు మంజూరు చేయాలని ఆయన ఎమ్మెల్యే ను కోరారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు ఆయన తెలిపారు.

## ఆవాజ్ భారీ బహిరంగసభ స్థల ఏర్పాట్ల పరిశీలన



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** తేరు మైదానంలో విఐపిలు వచ్చిపోయే మార్గాన్ని వీఐపీల వెహికల్స్ పార్కింగ్ స్థలాన్నిశనివారం గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ పరిశీలించారు. భద్రతాపరంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయంపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ర్యాలీ ప్రారంభమయ్యే స్థలం మక్కా మసీదు, కృష్ణారెడ్డి బంగ్లా, గాంధీ చౌక్, పాత బస్టాండు, కొత్త బస్టాండు, రాజీవ్ మార్గ్ నుండి తేరు మైదానం వరకు జరిగే ర్యాలీ ప్రశాం తంగా నిర్వహించడానికి ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడా నికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీఐపీలు వచ్చిపోయే మార్గాల ను ప్రజలు వచ్చిపోయే మార్గాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.

## నేడు అమరచింతకు మంత్రి వాకిటి శ్రీహరి రాక

**అమరచింత, మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు, పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ, మత్స్యశాఖ, క్రీడలు, యువజన శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి నేడు (ఆదివారం) అమరచింత మండలంలో జరుగు పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేయుచున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం. అరుణ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అలాగే టిపిసిసి కల్లుగీతా డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్ హాజరవుతున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయం

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పిల్లల్లో దాగిన సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని సద్దలగుండు ప్రాంతంలో నెలకొల్పిన కలాం డ్రీమ్ ఫోర్స్ సైన్స్‌ల్యాబ్‌ను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక అధునాతనమైన సైన్స్ ల్యాబ్ మన మహబూబ్‌నగర్‌కు అవసరం ఉందన్నారు. వాస్తవంగా పిల్లల్లో ఉత్సాహం కనిపిస్తోంది అని వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని ఆయన చెప్పారు. అందుకోసం ఒక మంచి ప్లాట్‌ఫాం ఏర్పాటు చేసుకోవాలని అందుకు అనుగుణంగా సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేసుకుందామని అందుకు మీ అందరూ కలిసి ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేసి ఇవ్వగలిగితే మన విద్యార్థులకు అందరికీ ఉపయోగపడే విధంగా సైన్స్ ప్రయోగశాల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ సహకారంతో బడ్జెట్‌లో కేటాయింపులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సంబంధించిన సైన్స్ అధ్యాపకులు చర్చించి సైన్స్ ప్రయోగాల ఏర్పాటుకు సంబంధించి నివేదిక తయారు చేసి ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కలాం డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ సభ్యులు శ్రీదర్, జనార్ధన్, రవీందర్ గౌడ్, మోహన్ రెడ్డి, వెంకటయ్య, వెంకటేశ్వరమ్మ, బానుకుమారి, చక్రవర్తి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మత్ అలి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపు సమస్యను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం

### - ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కంటి చూపు సమస్యను నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమని ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ గార్డెన్లో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ఎనిమిదవ రోజు ఆయన సందర్శించారు, ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లతో కొనసాగుతున్న శిభిరంలో ఐదు రోజులుగా 140 మందికి కంటి శుక్లాల పేషెంట్లకు విజయవం తంగా వైద్యులు సర్జరీ పూర్తి చేశారు, నేటితో ఉచిత కంటి వైద్య శిబిరం ముగియనుంది, ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం నుండి వెల్దండ,ఆమనగల్ పట్టణాలతో పాటు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయడంపై సంతృప్తిని ఇచ్చిందని కృష్ణారెడ్డి పేర్కొన్నారు, పేదప్రజల కంటి సమస్యల పరిష్కారంతో పాటు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ వందల మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయడం సంకిరెడ్డి సేవలు అభినందనీయమన్నారు, ఇప్పటికి మూడు మండలాలలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాలని 20,000 మందికి పైగా సందర్శించారని అందులో 15,000 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు, నియోజకవర్గ వ్యాప్తంగా 8000 మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణి చేశామని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. 450 మంది వరకు నిరుపేదలకు ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేశామని కృష్ణారెడ్డి తెలిపారు, ఇంత పెద్ద ఎత్తున ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరాలు నిరుపేదలకు కొత్త చూపునిస్తున్నాయన్నారు, ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సబ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, యాదయ్య, శ్రీపతి, శేఖర్, రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికి పదవులు

- గద్వాల, అలంపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల స్థానిక సంస్థాగత సమావేశం
- టిపిసిసి ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జ్ కుసుమ కుమార్
- ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్
- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతీ ఒక్కరికి ప్రాధాన్య క్రమంలో పదవులు అప్పగిస్తామని టిపిసిసి ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జ్ కుసుమ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జిల్లా కేంద్రంలోని హరిత హోటల్‌లో శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జ్ కుసుమ కుమార్. ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్. జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఇంచార్జ్ కొండేటి మల్లయ్య,టిపిసిసి నాయకులు శ్రీనివాసులు, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు,కాంగ్రెస్‌పార్టీని నమ్ముకున్న ప్రతికార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారిని పార్టీ ఎప్పుడు నిర్లక్ష్యం చేయ దని తగిన ప్రాధాన్యత ప్రకారం పదవులు కల్పిస్తామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓబిసి సెల్ ప్రెసిడెంట్ నల్లారెడ్డి,మధుసూదన్ బాబు,పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప,బల్గేర నారాయణ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుకన్య,జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగ శిరోమణి, గట్టు క్రిష్ణ,గౌస్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.ఆర్.శ్రీధర్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం ఐదు డిఏలను వెంటనే చెల్లించాలి

## - విశ్రాంత పీఈటి బి.గోపాలం



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఐదు డీఏలను వెంటనే చెల్లించాలని విశ్రాంత పీఈటి బి గోపాలం అన్నారు.పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మక్తల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి గోపాలం ఆధ్వర్యంలో శనివారము పెన్షనర్స్‌ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ గత సంవత్సరం నుండి రిటైర్మెంట్ అయినా పెన్షనర్స్‌కు రావలసిన బెనిఫిట్స్ వెంటనే నగదు రూపంలో చెల్లించాలని, రిటైర్డ్ అయిన పెన్షనర్స్ చాలా అప్పులు చేసి ,వడ్డీ చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వము వెంటనే గ్రహించి వారికి రావలసిన బెనిఫిట్స్ చెల్లించాలని, అలాగే ఐదు డిఏలను,కొత్త పిఆర్సిని వెంటనే అమలు చేయాలని, రిటైర్డ్ అయినాఎంప్లాయిస్ కు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో ఉచిత వైద్యం అందించాలని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ డబ్బులు అందించకుండా చాలా ఇబ్బందుల పాలు చేస్తుందని, పెన్షనర్స్ దాచుకున్న డబ్బులను రిటైర్మెంట్ అనంతరం చెల్లించకుండా చాలా ఇబ్బందుల పాలు చేస్తుందని, ఇది చాలా సహించరాన్ని అన్యాయమని బి.గోపాలం అన్నారు. ఈ కార్యక్రమంలో బి.సంజన, సూర్య ప్రకాష్, సిద్ధి లింగయ్య, జనార్ధన్, తులసప్ప, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, అరుణ, సుజాత, నర్సమ్మ, దేవేంద్రప్ప ,సురేందర్, రాములు, పాషా, తిప్పన్న, కిష్టయ్య గౌడ్, జగదీష్, మల్లికార్జున్, సయ్యద్ మౌలానా, అశోక్, 60 మంది సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## - ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పోరాటం

## - సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు




**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తోందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు ధ్వజమెత్తారు. శనివారం అమరచింత మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో సిపిఐ పార్టీ మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించన సభలో విజయరాములు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతున్నదని ఆయన ఆందోళన చెందారు. కేంద్ర ప్రభుత్వ బిజెపి పాలనలో మైనార్టీలకు, దళితులకు, బీసీలకు రక్షణ లేకుండా పోయిందని విజయరాములు విచారం వ్యక్తం చేశారు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి దారాదత్తం చేసి దేశాన్ని అప్పుల పాలు చేసిందని కేంద్ర ప్రభుత్వంపై విజయ రాములు మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఐ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలపై కార్యకర్తలు, నాయకులు ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి రవీందర్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, నాయకులు గోపాలకృష్ణ, భాస్కర్, రమేష్, కుతుబ్, తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ స్ఫూర్తితో హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

## - తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ మనోహర్



**పాలమూరు మేజర్‌న్యూస్:** బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ మనోహర్, ప్రధాన కార్యదర్శి మేడి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్‌శాఖ డివిజన్ ఆఫీస్ సర్కిల్ ఆఫీస్‌ల ఎదురుగా జరిగిన ఆ సంఘం జెండా ఆవిష్కరణ మహోత్సవాల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం నేషనల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన మహోత్సవం సభ ప్రసంగించారు. ప్రభుత్వ శాఖల్లో చిత్తశుద్ధితో పనిచేసేది ఏసీ ఎస్టీ లేనని, పాలకులు, అధికారుల నిర్లక్ష్య ఫలితంగా పదోన్నతులు, రిజర్వేషన్లు అమలులో మాత్రం వెనుకకు అణిచివేయబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ప్రమోషన్ కల్పించకపోతే ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందాన్నారు. మెరిట్ పేరుతో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించాలన్నారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్టు విధానం వల్ల దళితులు గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేస్తే సహించేది లేదన్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు, కాంట్రాక్టు, ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై పోరాటం చేయడంలో సంఘం అగ్ర భాగాన నిలిచిందని, భవిష్యత్తులోనూ పోరాడుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగుల మధ్య చిచ్చుపెట్టి విడదీసే కుట్రలు పసిగడుతూ ఐక్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అదనపు కార్యదర్శి సోమ్లా నాయక్, టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు ఆనంద్ బాబు, ప్రధాన కార్యదర్శి బీచుపల్లి కార్యనిర్వాక అధ్యక్షులు జై నరసింహ ఉపాధ్యక్షులు ఎస్ మహేష్, మహబూబ్నగర్ రీజినల్ కార్యదర్శి టీ.గంగాధర్, హుస్సేన్, రామకృష్ణ, వివిధ జిల్లాల రీజియన్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# జీవో - 317 ను సవరించాలి

## ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూఖ్ హుస్సేన్




**పాలమూరు మేజర్ న్యూస్ :** స్కూల్ అసిస్టెంట్ పోస్టును జోనల్ పోస్టుగా మార్చుతూ తీసుకువచ్చిన 317 జీ. వో ను సవరించాలని తెలంగాణ ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూఖ్ హుస్సేన్ అన్నారు. శనివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ని అంబేద్కర్ కళాభవనంలో ఏర్పాటుచేసిన ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గత తెరాస ప్రభుత్వం తెచ్చిన 317 జీ వోతో చీకట్లో మిగిల్చిన బాధిత 75 శాతం మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోజనం కలిగించడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం స్కూల్ అసిస్టెంట్ పోస్టును జోనల్ పోస్టుగా మారిస్తే అన్యాయం జరుగుతుందని, వందల కిలోమీటర్ల దూరంలో పనిచేస్తూ మిగిలిపోయిన ఉపాధ్యాయులందరికీ న్యాయం చేసినట్టు అవుతుందని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ జేఏసీ నాయకులతో చేసుకున్న ఒప్పందాన్ని పాటించి న్యాయం చేయాలని కోరారు. 750 కోట్ల కు గాను తక్కువబడ్జెట్ విడుదల చేయడం వల్ల రాష్ట్రంలోని ఉద్యోగ, పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంఘ పక్షాన అభ్యర్థిని పోటీలో ఉంచాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖలీల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సయ్యద్ అబ్దుల్ వహీద్ షాహ్ ఖాద్రి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి,రాష్ట్ర కోశాధికారి ఎండి రషీద్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ షేక్ ఫరీద్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హబీబ్ అబ్దుల్ రెహ్మాన్,వక్ఫ్ పరి రక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎం ఎ నిజాం, పెన్షన్ నర్ యూనిట్ అధ్యక్షులు సయ్యద్ ఖాజా నిజాముద్దీన్ ,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అహ్మద్, అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ సయీద్ ఖాదర్ వలీ,సలహాదారులు మొహమ్మద్ ఖయ్యాం యూసుఫ్ బిన్ నాసర్, కోశాధికారిమొహమ్మద్ ఆరిఫ్, లీగల్ అడ్వైసర్ అడ్వకేట్ ముహమ్మద్ వహాబ్, మహిళా కార్యదర్శి డాక్టర్ అస్మా ఫాతిమా, అదనపు ప్రధాన కార్యదర్శి ఎం డి అజీమ్, ఆవాస్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎండి ఖయ్యాం సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కాలిఫోర్నియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన డాక్టర్ ఎం డీ గౌస్ మొహియుద్దీన్ న్ను ఘనంగా సన్మానం చేశారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## - సైబర్ నేరాలపై ఎం. వి.ఎస్. కళాశాల మైదానంలో అవగాహన కార్యక్రమం



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటున్న సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి, జాగ్రత్తగా ఉండాలని భారతీయ స్టేట్ బ్యాంక్ మహబూబ్ నగర్ రీజినల్ మేనేజర్ రామమూర్తి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక %వీఎూ% కళాశాల మైదానంలో బ్రాంచి మేనేజర్లతో కలిసి ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా రీజినల్ మేనేజర్ రామ మూర్తి మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు ప్రతి రోజు కొత్త కొత్త పద్దతులతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. కొందరికి మీ బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ కార్డ్ లింక్ లేదు, క్రింద ఇచ్చిన లింక్ లో మీ బ్యాంక్ అకౌంట్ వివరాలు పొందు పర్చమని లింకులు పంపుతున్నారు. సైబర్ నేరగాళ్ళు పంపిన లింక్ పై క్లిక్ చేసి వివరాలు ఇస్తే, బ్యాంకు ఖాతా ఖాళీ చేస్తున్నారు. "కొందరకి మీ ఖాళీ స్థలం లో సెల్ టవర్ పెట్టి మీకు ప్రతి నెల కిరాయి చెల్లిస్తాం", "యువతకు మరియు గృహిణులకు మీకు ఆన్‌లైన్‌లో పని చేసే ఉద్యోగం", "మరి కొందరికి మీకు ఆన్‌లైన్‌లో ముద్ర రుణం అని ముందుగా కొంచెం ప్రాసెసింగ్ ఫీజు కట్టమంటారు. మనం డబ్బు పంపితే, ఇంకా లాయర్ వెరిఫికేషన్ చార్జీలు అని, ఇతర ఛార్జీలు అని రకరకాల పేర్లతో డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారని" ఆయన రక రకాల సంఘటనలు సోదాహరణంగా వివరించారు. "కొందరికి ఆదాయపు పన్ను శాఖ నుండి మీరు కట్టిన ఆదాయపు పన్ను లో కొంత వెనక్కి వస్తుంది", "లింక్ లో మీ ఖాతా వివరాలు పంపమంటారు" "మీ పిల్లలకు ప్రమాదం జరిగి ఆసుపత్రిలో ఉన్నారు", "వారి చికిత్స కొరకు డబ్బు పంపమని లేదా పిల్లలు గంజాయి తీసుకున్న కేసులో అరెస్టు అయ్యారు. విడిపించడానికి డబ్బు పంపమని" "మరి కొందరికి మీ ఆధార్‌కార్డ్‌తో తీసిన సిమ్‌కార్డ్ ఉగ్రవాదులు వాడుతున్నారు అని పోలీసుల డ్రెస్ వేసుకొని సైబర్ నేరగాల్లు వీడియోకాల్స్ చేసి, డబ్బులు పంపమని ఇలా రకా రకాలుగా భయపెడుతున్నారు. "కొందరికి స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టమని నకిలీ ఆప్‌లు పంపి కోట్ల రూపాయలు హరిస్తున్నారని శ్రీ రామమూర్తి వివరించారు" ఇలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, ఒక వేళ పొరపాటున మోసపోతే, వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు సైబర్ నేరం యొక్క వివరాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ రామమూర్తితో పాటు వారి కార్యాలయ సిబ్బంది శ్రీమతి నళిని, బాల సుబ్రమణ్యం, జగన్, భూషణ్, ప్రవీణ్, స్థానిక పట్టణ బ్రాంచి మేనేజర్లు కల్వ భాస్కర్, అల్తాఫ్, మోహన్, %ఎ×ణూ% ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సబ్యులు ప్రభావతి, నరేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ తహసీల్దార్ కార్యాలయాన్ని శనివారం అదనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ)మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన భూభారతి రిపోర్టుపై,కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన వివరాలపై అరాతీశారు. తహసీల్దార్ కార్యాలయంలోనీ రికార్డులను, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు,పెండింగ్ పనులను తొందరగా పూర్తి చేయాలని, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులను,ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను తొందరగా పరిష్కరించాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటి సువర్ణ, ఆర్ఐలు రామాంజనేయులు, గాయత్రి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## బిజెపి లీగల్ సెల్ ఆధ్వ ర్యంలో రాంచందర్ రావుకు ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావును శనివారం హైద్రాబాద్ పార్టీ కార్యాల యంలో రాష్ట్ర బిజెపి లీగల్‌సెల్ ఆధ్వర్యంలో జిల్లాల కన్వీనర్లు పూల మాలలతో శాలువా లతో ఘనంగా సన్మానించారు. నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ న్యాయ వాదుల సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని, సంక్షేమ నిధి, భీమా, హౌజింగ్ కార్పొరేషన్ ద్వారా ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.

## రెవెన్యూ సిబ్బంది సెలవు దినాల్లో విధుల్లో



**వెల్దండ మేజర్‌న్యూస్:** రెవెన్యూ సిబ్బంది సెలవుదినాల్లో సైతం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ శనివారం కనబడ్డారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు . ఆగస్టు 15 లోపు పరిష్కరించాలని అధికారులు ఆదేశాల మేరకు సెలవులకు స్వస్తి చెప్పి పనిలో నిమగ్నమైన వారు. తహసిల్దార్. కార్తీక్ కుమార్. డిప్యూటీ తహ సిల్దార్. కిరణ్ కుమార్. ఆ రైలు శంకర నాయక్. శైలజ. సిబ్బంది. గణేష్. సహదేవ్. మహేష్. రమేష్. స్వరూప. సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**చారకొండ: మేజర్ న్యూస్ :** రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషను హర్షిస్తు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బలరాం గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకున్న నిర్ణయం హర్షదాయకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలు రుణపడి ఉండాలని అన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చత్తా చాటడం కాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్యగౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, ఎన్ఎస్ఈయూఐ మండల అధ్యక్షుడు గోరేటి శివ, మాజీ ఎంపీటీసీ చారకొండ అంజయ్య, నాయకులు కుకుడాల శ్రీనివాసులు, కందికంటి శ్రీనయ్యగౌడ్, జెల్ల చంద్రయ్యగౌడ్, నర్సింహచారి, జగత్ రెడ్డి, పర్వతాలు, రామస్వామి, వెంకటేష్, భరత్, కపురనాయక్, మహేష్, భూపత్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి చీఫ్ ను సన్మానించిన పేట బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర బిజెపి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ .రాంచందర్ రావు ను పాలమూరు ఎంపి డి కే అరుణమ్మ తో కలసి శనివారం నారాయణపేట బిజెపి నాయకులు ఘనంగాసన్మానించారు.రాంచందర్ రావు బిజెపి రాష్ట్ర అధ్య క్షుడిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ పాండు రెడ్డి,జిల్లా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్,మాజీ ప్రధాన కార్యదర్శి కే. రఘు రామయ్య గౌడ్, మహిళా మో ర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్,మైనార్టీ మోర్చా నాయకుడు మహ బూబ్ అలీ,జిల్లా నాయకులు కే.బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలకు సరిత ను ఆహ్వానించిన - ఆవాజ్ కమిటీ సభ్యులు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** మైనారిటీల పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, వెనుకబాటుతనం వంటి సమస్యలతో పాటు లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన కోసం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవాజ్ 3వ మహాసభకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ను ఆహ్వానించిన ఆవాజ్ కమిటీ సభ్యులు. జబ్బర్,మధుసూదన్ బాబు, రహెమన్,షరీఫ్ తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లి నుండి తెలకపల్లికి బస్సు నడపాలి : మాజీ ఎంపీటీసీ ఏ మురళి



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి మండల పరిధిలోనిపెద్దపల్లి నుంచి తెలకపల్లి మండల కేంద్రం వరకు ఆర్టీసీ బస్సును నడిపించాలని పెద్దపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎ. మురళి డిమాండ్ చేశారు, మండల కేంద్రంలో శనివారం మాజీ ఎంపీటీసీ మురళి విలేకరులతో మాట్లాడారు. గత ఐదారు సంవత్సరాలుగా పెద్దపల్లి నుంచి తెలకపల్లి వరకు ఆర్టీసీ బస్సును ఎవరు నడిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ సౌకర్యం సరిగా ఉన్న బస్సులు నడిపించడంలో ఆర్టీసీ అధికారులు విఫలమయ్యారని ధ్వజ మెత్తారు. ఇప్పటికైనా పెద్దపల్లి నుంచి తెలకపల్లి మండల కేంద్రం వరకు ఆర్టీసీ బస్సును నడిపించాలని ఆయన డిమాండ్ చేశారు, తెలకపల్లి మండల కేంద్రానికి వివిధ పనులపై కార్యాలయాలకు వచ్చే గ్రామప్రజలు అదనపు కిలోమీటర్లు దూరం ప్రయాణం చేస్తూ, వ్యయ ప్రయాసాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ డిపోలకు చెందిన ఆర్టీసీ అధికారులు స్పందించి వెంటనే తెలకపల్లి మండలంలోని పెద్దపల్లి నుంచి తెలకపల్లి మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సులో నడిపించాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఏం మురళి డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు ఫ్రీ బస్ పాస్ ఇవ్వాలని మంత్రికి వినతి



**ఊట్కూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలోని విద్యార్థులు పట్టణాలకు వెళ్లి చదువుకోవడం కోసం 12 సంవత్సరాల లోపు విద్యార్థులకు 35 కిమీ వరకు ఫ్రీ బస్ పాస్ ఇవ్వాలని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి కి సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా వినతి పత్రం సమర్పించారు. మణి పాస్ విద్యార్థులకు 35 కిమీ.వరకు ఇచ్చినట్లు ఫ్రీ బస్ పాస్ కూడా 12 సంవత్సరాల లోపు విద్యార్థులకు 35 కిమీ వరకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా బిజ్వార్ - ధన్వాడ మరియు బిజ్వార్ - మక్తల్ కు ప్రయాణీకులకు ,విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పోలీసు కుటుంబానికి ఆర్థిక భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్‌ను అందజేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు ఐపీఎస్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా కే.టి.దొడ్డి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన మహిళా కానిస్టేబుల్ సిహెచ్ . శ్రావణి (డబ్ల్యు పిసి - 230) , 2024 సెప్టెంబర్ 18న జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతిచెందారు. ఈ నేపథ్యంలో, శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు ఐపీఎస్ బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా నిధుల కింద రూ.16 లక్షల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ బాధితురాలి కుటుంబ స్థితిగతులను తెలుసుకొని మాట్లాడుతూ తమ కుటుంబానికి పోలీస్ శాఖ అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితురాలి తల్లి ఇందిరమ్మ, తండ్రి ఈశ్వరయ్య, ఎ.ఓ సతీష్, నాగమణి మరియు విజయలక్ష్మి పాల్గొన్నారు.

## జిల్లా మాజీ రైతు సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి ని పరామర్శించిన : మాజీ మంత్రి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్ద మందడి మండలం జిల్లా మజీ రైతు సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి కి అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం రోజు వారి నివాసానికి వెళ్లి కలిసి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.మాజీ మంత్రి వెంటసేనాపతి, పురుషోత్తం రెడ్డి ,రమేష్, కురుమూర్తి, గొల్ల మౌళి, ఆంజనేయులు, వెంకటన్న, తదితరులు ఉన్నారు.

## అగ్రహారంతండాలో విషాద చాయాలు



**చారకొండ: మేజర్ న్యూస్ :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గేట్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని అగ్రహారంతండాకు చెందిన నేనావత్ వర్షిత్ నాయక్(21) మహేశ్వరం నుంచి హైదరాబాద్ కి కారులో ఒక్కడే బయలుదేరుతుండగా మహేశ్వరం గేట్ వద్ద ఎదురుగా వస్తున్న డీజిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వర్షిత్ నాయక్ అక్కడిక్కడే మృతి చెందాడు. వర్షిత్నాయక్ చెన్నైలోని యూనివర్సిటీలో ఇటివలే ట్రిపుల్ ఐటి పూర్తిచేశాడు. మృతుడు తండ్రి బన్సీలాల్ నాయక్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. బన్సీలాల్‌కి ఒక కూతురు. ఒక్కడే కుమారుడు ఉన్నారు. ఉన్న ఒక్క కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అగ్రహారంతండాలో విషాద చాయాలు అలుముక ఉన్నాయి. తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు, బందువుల రోదనలు మిన్నంటాయి. శనివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులు, బంధువులు, తండా వాసులు వర్షిత్ నాయక్ అంత్యక్రియలు పూర్తి చేశారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం. కల్వకుర్తి జేఏసి చైర్మన్ సదానందం గౌడు.



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్ర క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయమని, భవిష్యత్తులో సామాజిక విప్లవానికి నాంది పలుకుతుందని కల్వకుర్తి జేఏసి చైర్మన్ సదానందం గౌడు శనివారం ఒక ప్రకటనలో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుతో బీసీలు రాజకీయంగా రాణించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తెలంగాణ జేఏసి స్వాగతిస్తుందని, దీన్ని ఖచ్చితంగా అమలు చేయాలని చరిత్ర పుటల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుస్తారని సదానందం గౌడు పేర్కొన్నారు.

## బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి డా. వాకిటి శ్రీహరి



**మాగనూరు మేజర్‌న్యూస్:** మాగనూరు కేంద్రం నుండి అచ్చంపేట గ్రామానికి మూడు కోట్ల తొంబై లక్షల రూపాయలతో నూతనంగా బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా మాట్లాడుతూ వడ్వాట్ మీదుగా అడవి సత్కారం మాగనూరు నుండి వర్కూర్ మీదుగా నేరడగం వరకు పునరుద్దరించే దిశగా అడుగులు వేస్తామని రాబోయే రోజుల్లో ప్రతి గ్రామానికి రోడ్డు ఉండేలా చొరవ తీసుకుంటానని అదేవిధంగా మాగనూరు వాగుపై చెక్ డ్యాములను నిర్మించి రైతులకు సాగునీటిని అందించే విధంగా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, శివరాంరెడ్డి, రవీందర్, వాకిటి శ్రీనివాసులు, సంబంధిత అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్త్ కోర్సు ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు చివరి తేది జూలై -15

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎంబిఎ, ఎంబిఎ. హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్ ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకోవడానికి జూలై-15 చివరి తేదీ అని ఓపెన్ వర్సిటీ విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ డా. వై. వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఎంబిఎలో గాని, ఎంబిఎ హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్ మెంట్‌లో చేరాలంటే ఐసెట్‌లోగాని, ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ ప్రరీక్షలో గాని తప్పని సరిగా అర్హత సాధించాలి. డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ దరఖాస్తు చేయాలంటే డిగ్రీలో 50 శాతం మార్కులు పొందినవారు అర్హులు.ఎస్టీ,లకు 45 శాతం మర్కులు తప్పనిసరి. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారు అపోలో ఫార్మసీ,కిమ్స్, డెక్కన్ మెడికల్ కళాశాలలోని ఎంబిఎ హాస్పిటల్ హెల్త్‌కేర్ మేనేజ్ మెంట్ అడ్మిషన్ పొందవచ్చు. యూనివర్సిటీలోని జనరల్ ఎమ్‌బిఎలో చేరాలన్నా ఈ ప్రవేశ పరీక్ష రాయలన్నారు. వివరాలకోసం www.braouonline.in సంప్రదించాలన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక సరఫరా - నిర్మాణం పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు - తహసీల్దార్ కె ఎల్లన్న




**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుకను సరఫరా చేస్తున్నామని ఎవరన్నా ఇండ్ల నిర్మాణం పేరుతో ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ కే ఎల్లన్న హెచ్చరించారు శనివారము మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇళ్ళకు సంబంధించి అనేకమందికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్లు ఇసుక సరఫరా చేస్తున్నామనీ ఆయన తెలిపారు. కొంతమంది దురాశపరులు ఇసుకను ట్రాక్టర్లతో అక్రమంగా వేరేచోట డంపులు చేసి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నట్లు మా దృష్టికి రావడం జరిగిందన్నారు. ఇకనుండి ఇందిరమ్మ ఇసుక లబ్ధిదా రులకు ఇసుకను సరఫరా చేయడానికి విధివిధానాలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ వేబిల్లును పోలీసు వారికి ఇచ్చి వారి ద్వారా రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల ఇసుక లబ్ధిదారులు ఈ క్రింది ఫారంలో తప్పనిసరిగా తీసుకొని రావలెను లేనిచో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అనుమతులు ఇవ్వబడదని ఆయన తెలిపారు. ఆ గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి సంతకం చేసిన దరఖాస్తు ఫామ్, లబ్ధిదారిని ఆధార్ కార్డు, లబ్ధిదారుని ఇందిరమ్మ ఇల్లు ప్రస్తుత పరిస్థితి ఫోటో, ట్రాక్టరు వాలిడ్ కాగితాలు, ట్రాక్టరు ఇన్సూరెన్స్ కాపీ, డ్రైవర్ యొక్క డ్రైవింగ్ లైసెన్సు కాగితాలు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని అప్లికేషన్ ఫారం, ఈ విధంగా తీసుకుని వచ్చినట్లయితే పరిశీలించి వేబుల్స్ మంజూరు చేయబడునని ఆయన తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమంగా రవాణా చేయడానికి అధికార యంత్రాంగం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించ బోధనీ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుపై సూచనలు గమనించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రుణబీమా.. అతివలకు ధీమా..

- ప్రమాద బీమా పథకం 2029 వరకు పొడిగింపు
- అమలు బాధ్యత స్త్రీనిధికి
- ప్రమాదంలో మరణిస్తే 10 లక్షల పరిహారం
- జిల్లాలో 11 మంది సభ్యుల కుటుంబాలకు కోటీ పదిలక్షల మంజూరు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిన్న మొత్తాల పొదుపుతో ఆర్థిక క్రమశిక్షణ కు మరో పేరుగా ఉన్న పొదుపు సంఘాల మహిళలు స్త్రీనిధి, బ్యాంక్ లింకేజ్ రుణాలతో ఆర్థికంగా ఎదగడమే కాకుండా కుటుంబాలను ఉన్నతస్థాయిలో నిలుపుతున్నాయి. విధి వక్రీకరించి మృత్యు సంభవిస్తే ఆ సంఘ సభ్యుల కుటుంబాలకు ఆసరాగా ప్రభుత్వం నుండి భీమా సౌకర్యం కల్పించడంతో ఆ కుటుంబం ఆర్థిక కష్టాల నుండి గట్టెక్కే అవకాశం ఏర్పడుతుంది. సంఘ సభ్యురాలు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి పది లక్షల రూపాయలు బీమా వర్తిస్తుంది. ఇలా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 11 మంది సభ్యుల కుటుంబాలకు ఒక కోటి పది లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఆర్థికంగా పురోగతి సాధిస్తున్న మహిళలు మహిళలు పొదుపు సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వివిధ వ్యాపారాలలో తమ ప్రత్యేకతను చాటుతున్నారు. రుణాల ద్వారా ఆర్థిక చేయూతనందిస్తున్న ప్రభుత్వం పొదుపు సంఘాలలోని సభ్యులు మరణిస్తే ఆ రుణం సంఘానికి సభ్యులకి భారం కాకూడదన్న ఉద్దేశంతో గత ఆర్థిక సంవత్సరం నుంచి రుణ మరియు ప్రమాద బీమా పథకాలను ప్రవేశపెట్టింది. సభ్యులపై ఒక్క రూపాయి కూడా భారం మోపకుండా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తూ ఈ బీమా పథకాలను అమలు చేస్తున్నది. దీంతో స్వయం సహాయక సంఘాలలో చేరే మహిళల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోయింది. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న బీమా పథకాలలో లోన్ బీమా పథకం కింద బ్యాంకులింకేజ్ ద్వారా రుణం తీసుకున్న సభ్యురాలు ఏదేని కారణం చేత మరణించినట్లయితే రుణ బకాయి నిల్వ (గరిష్టంగా రెండు లక్షల వరకు) సంఘం పొదుపు ఖాతాలో జమ చేస్తుంది. ప్రమాద బీమా పథకంలో పొదుపు సంఘంలో సభ్యురాలు అయి ఉండి రుణం ఉన్న, లేకున్నా ప్రమాదవశాత్తు మరణించిన సభ్యురాలు కుటుంబ సభ్యులకు 10 లక్షల బీమాను ప్రభుత్వం అందిస్తుంది.



**భీమా పథకం పొడిగింపు :** ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో 619 గ్రామ సంఘాలలో 14669 సంఘాలలో 1,32021 మంది సభ్యులు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో 79 స్లమ్ సమాఖ్యలలో 1995 సంఘాలలో 15960 మంది సభ్యులు ఉండగా వీరందరికీ ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగిస్తూ దీని అమలను స్త్రీనిధి ద్వారా జరపాలని ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. అమలు తీరు ఇలా రుణ, ప్రమాద బీమాలను ప్రభుత్వం స్త్రీనిది, సెర్ప్, మెప్మా ద్వారా అమలుపరుస్తుంది. మరణించిన సభ్యురాలు వివరాలను సెర్ప్ ,మెప్మా అధికారులు ఆన్లైన్లో నమోదు చేసి సంఘం తీర్మానం, రుణ స్టేట్మెంట్లు తదితర డాక్యుమెంట్లను అప్లోడ్ చేస్తారు. అనంతరం వివిధ దశలలో స్త్రీనిది అధికారులు వాటిని పరిశీలించి బీమా మొత్తాలను సంఘం ఖాతాకు, నామినీ ఖాతాకు జమ చేస్తారు. గత ఆర్థిక సంవత్సరంలో ప్రమాద బీమా క్లెయిమ్ లు 16 నమోదు కాగా రుణబీమా క్లెయిమ్ లు 117 నమోదయ్యాయి .వీటిలో ఇప్పటివరకు రుణ బీమా 76 మంది సభ్యుల కుటుంబాలకు 44 లక్షల రూపాయలు ,ప్రమాద బీమా పథకం నుండి 11 మంది సభ్యుల కుటుంబాలకు ఒక కోటి పది లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి.

### బీమా పథకాల అమలుకు పటిష్ట చర్యలు..



రుణ మరియు ప్రమాద బీమా పథకాలను పటిష్టంగా అమలుపరిచేందుకు, నమోదు చేయబడిన అన్ని క్లెయిమ్‌లను వేగంగా పరిష్కరించి సంఘం మరియు నామినీ ఖాతాకు క్లెయిమ్ మొత్తాన్ని జమచేసేందుకు సెర్ప్, మెప్మా అధికారులతో సమన్వయం చేసుకొని అన్ని చర్యలను చేపడుతున్నాం. పెండింగ్లో ఉన్న అన్ని క్లెయిమ్‌లను వెంటనేమంజూరు అయ్యేవిధంగా చూస్తాము.

**– స్త్రీనిధి రీజినల్ మేనేజర్ జి. మహేంద్ర కుమార్**

### అవగాహన కల్పిస్తున్నాం..



ప్రభుత్వం అందిస్తున్న భీమా పథకాలు మరియు స్త్రీనిధి సురక్ష సంఘానికి, సభ్యులకు భరోసాను కల్పిస్తున్నారు. సెర్ఫ్, మెప్మా అధికారులతో కలిసి అన్ని గ్రామ సంఘాలలో అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నాము. ప్రభుత్వ నిర్ణయం కారణంగా జిల్లాలో కొత్త సభ్యులు మహిళా సంఘాల్లో చేరి రుణాలు పొందేందుకు అధికంగా ముందుకు వస్తున్నారు.

**– స్త్రీనిది మేనేజర్ పి. విక్రమ్ కుమార్.**

## చిన్నవయసులో యుగంధర్ రెడ్డి మృతి బాధాకరం



**పెద్దమందడి మేజ ర్ న్యూస్ :** విహార యాత్రకు వెళ్లి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో యు గంధర్ రెడ్డి మృతి చెందడం తనను తీవ్రంగా కలిచి వేసిందని ఆయన ఆత్మకు శాంతి కలగాలని వైద్యశాఖ తరఫున యుగేందర్‌రెడ్డి కుటుంబానికి రావలసిన బెన్ఫిట్స్ ను అందజేస్తామని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తెలిపారు. పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన యుగేందర్ రెడ్డి గత వారం రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ఈ క్రమంలోశనివారం గ్రామంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా మృతుడు యుగేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రోడ్డు ప్రమాదానికి గల కారణాలను మృతుడి తండ్రిరాంరెడ్డితో అడిగి తెలుసుకున్నారు మృతుడు యుగంధర్‌కి కుటుంబానికి సంబంధించి సహాయ, సహకారాలు అందించేందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే వారి కుటుంబానికి భరోసా కల్పించారు కార్యక్రమంలో గ్రామ నాయకులు అశోక్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల, రాజాపూర్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757